హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రము

వర్సెస్

సురేష్ కుమార్ వెర్మా మరియు మరొకరు.

జనవరి 24, 1996

[K.రామస్వామి, S.సఘీర్ అహ్మద్ మరియు G.B.పట్టనాయిక్, న్యాయమూర్తులు]

సేవా చట్టము:

నియామకం-ప్రాజెక్ట్ ముగింపుకు వస్తోంది-సేవలను నిలిపివేయడం-వారిని ఏ ఇతర పనిలోనూ లేదా ఇప్పటికే ఉన్న ఖాళీలకు బదులుగా వారిని నియమించాలని కోర్టులు ఆదేశాలు ఇవ్వలేవు-నియామకపూ నియమాలను అనుసరించి, తదనుగుణంగా నియామకాలు చేయడానికి రాష్ట్రం కట్టుబడి ఉంటుంది-నియమించడానికి న్యాయస్థానాల ఆదేశం-నియమాలకు విరుద్ధంగా న్యాయ ప్రక్రియ మరో నియామక పద్ధతిగా మారనుంది-రోజువారీ వేతనాలపై వారి సేవా వ్యవధి మేర వారి వయోపరిమితిలో అవసరమైన సడలింపును పరిగణనలోకి తీసుకోవాలని, ఆపై వారు అర్హత కలిగి ఉంటే నియమాల ప్రకారం అటువంటి వ్యక్తులని పరిగణనలోకి తీసుకోవాలని రాష్ట్రాన్ని ఆదేశించదమైనది.

సివిల్ అప్పీలు అధికారపరిధి: సివిల్ అప్పీల్ నెం.3492/1996.

C.W.P.నెం.722/ 1993 యందు హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు తేదీ 10.9.93 నాడు ఇచ్చిన తీర్పు మరియు ఉత్తర్వు నుండి.

సంజయ్ కుమార్ పాఠక్, నరేష్ K. శర్మ, అప్పీలుదారు తరపున

మహాబీర్ సింగ్, ప్రతివాదుల తరపున.

కోర్టు యొక్క ఈ క్రింది ఉత్తర్వు జారీ చేయబడింది:

ఆలస్యం క్షమించబడింది.

మేము ఇరు వైపుల న్యాయవాదుల వాదనలు విన్నాము. హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు జారీ చేసిన ఆదేశాల కారణంగా ప్రత్యేక అనుమతి ద్వారా ఈ అప్పీలు ఏర్పడినది. తేదీ 10.9.1993 న C.W.P.నెం.722/93 యందు ఈ కేసులో, హైకోర్టు డివిజన్ బెంచ్ ప్రతివాదులు తన ఆదేశాలకు అనుగుణంగా రోజువారీ వేతనాలపై అసిస్టెంట్ డెవలప్మెంట్ ఆఫీసర్లుగా తిరిగి నియమించబడ్డారనే కారణంతో విషయాలను పరిష్కరించింది. రాష్ట్రం క్రింద ఉన్న వివిధ సేవలకు లేదా రాష్ట్రం క్రింద ఉన్న

తరగతి పోస్టులకి నియామక నియమాలను రూపొందించిన తరువాత, రాష్ట్రం దానిని అనుసరించాల్సి ఉంటుందని, నియామక నియమాల ప్రకారం అభ్యర్థుల ఎంపిక జరగాలని, తదనుగుణంగా నియామకాలు జరగాలనేది స్థిరపడిన చట్టము. పోస్టుకు జోడించిన విధులను నిర్వర్తించిన తేదీ నుండి ప్రస్తుత వ్యక్తి(ఇన్కంబెంట్) సేవలలో సభ్యుడు అవుతాడు. నిబంధనల ప్రకారం రోజువారీ వేతన ప్రాతిపదికన నియామకము అనేది ఒక పోస్టుకు నియామకం కాదు.

ప్రతివాదులు పనిచేసిన ప్రాజెక్ట్ ముగిసిందని, అందువల్ల, పని లేకపోవడం వల్ల వారిని తప్పనిసరిగా తొలగించినట్లు తెలుస్తోంది. వారిని మరే ఇతర పనిలో తిరిగి చేర్చడానికి లేదా ఇప్పటికే ఉన్న ఖాళీలకు బదులుగా వారిని నియమించడానికి కోర్టు ఎటువంటి ఆదేశాలు ఇవ్వలేదు. లేదంటే, నియమాలకు విరుద్ధంగా న్యాయ ప్రక్రియ మరో నియామక పద్ధతిగా మారనుంది.

హైకోర్టులో దాఖలు చేసిన కౌంటర్ అఫిడవిట్ లో ఖాళీలు ఉన్నాయని అంగీకరించారని, అందువల్ల ప్రతివాదులు సర్వీసులో కొనసాగడానికి అర్హులని ప్రతివాదుల తరఫు న్యాయవాది మహాబీర్ సింగ్ వాదించారు. ఈ వాదనతో మేము ఏకీభవించము. ఖాళీలను నియమాలకు అనుగుణంగా భర్తీ చేయాల్సి ఉంటుంది మరియు లేకపోతే అర్హత ఉన్న అభ్యర్థులందరూ నియామకం జరిగినప్పుడు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు మరియు అర్హులైన అభ్యర్థులందరితో పాటు ప్రత్యక్ష నియామకం కోసం నిబంధనల ప్రకారం యోగ్యత(మెరిట్) ఆధారంగా వారి క్లెయిములను పరిగణనలోకి తీసుకుంటారు. రోజువారీ వేతనాలపై నియామకం సాధారణ నియామకాలకు ఒక మార్గంగా ఉండకూడదు, ఇది అక్రమ మార్గమైన ప్రవేశము, సేవా సామర్థ్యానికి హానికరం మరియు బంధుప్రీతి మరియు అవినీతి విత్తనాలను పెంపొందిస్తుంది. నాల్గవ తరగతి ఉద్యోగులకు కూడా నియమాలకు అనుగుణంగా నియామకం చేపట్టాలనేది ఒక ముందస్తు షరతు అని సమానంగా స్థిరపడిన చట్టము. తాత్కాలిక స్వభావం గల విధులను నిర్వర్తించే పని-ఛార్జ్(వర్క్-చార్జ్) ఉద్యోగులు మాత్రమే ఒక పదవికి నియమించబడరు, కానీ పని ఉన్నంత కాలం తాత్కాలిక మరియు అత్యవసర స్వభావం గల పనిని నిర్వహించాల్సిన అవసరం ఉంది. ఒక తాత్కాలిక ఉద్యోగి స్థానంలో మరొక తాత్కాలిక ఉద్యోగిని భర్తీ చేయలేరు.

ఈ పరిస్థితులలో, హైకోర్టు అభిప్రాయం సరైనది కాదు. తదనుగుణంగా ఇది త్రోసిపుచ్చబడినది. ప్రతివాదులు ఇప్పుడు అధిక వయస్సు గలవారని పేర్కొనబడింది. వారు ఏదైనా రెగ్యులర్ నియామకము కోసం దరఖాస్తు చేస్తే, ఆ సమయానికి వారు వయస్సు ద్వారా నిషేధించబడితే, రోజువారీ వేతనాలపై వారి సేవా వ్యవధి మేర వారి వయోపరిమితిలో అవసరమైన

సడలింపును పరిగణనలోకి తీసుకోవాలని, ఆపై వారు అర్హత కలిగి ఉంటే నియమాల ప్రకారం వారి విషయాలను పరిగణనలోకి తీసుకోవాలని రాష్ట్రాన్ని ఆదేశించడమైనది.

తదనుగుణంగా అప్పీలు అనుమతించబడినది. ఖర్చులు లేవు.

అప్పీలు అనుమతించబడింది.

అనువదించినవారు ARK.

అనువదించిన పేజీల సంఖ్య – 2.